వెంకమ్మగారి కవిత్వము

వేదాంతము

శ్రీ, కాకుళం శ్రీమహాలక్ష్మీ స్త్రీ స
మాజ షష్ట్యబ్దసంవత్సర సభలో మహా
రాజశ్రీ సోదాంహాండా శాస్త్రి
బి. హన్మ గారయిన కాపవరపు సాప
శాస్త్రిగారు చెప్పిన ఉపన్యాసము.

మ. రా. రా. శ్రీ కళ్లేపల్లి
రామమూర్తి పంతులు గారిచే
ప్రచురింపబడినది.

శ్రీ గాయత్రీ ప్రెస్,
శ్రీకాకుళం.
1920.

వర్ణాశ్రమములను గురించి సిద్ధార్థినా

మ సంవత్సర మార్గశిర మాసమందు గంజాంజిల్లా

శ్రీ గాకుళము లో శ్రీ మహాలక్ష్మీ స్త్రీ సమాజ ష

ష్ట్యబ్దపూర్తి సభలో మహారాజశ్రీ సౌదాంబుం

డా సాంప్రదాయిస్ట్రీలు గారి కాపవరపు పాప

మ్మగారు చెప్పిన ఉపన్యాసము.

ఇష్టదేవ ప్రార్థనార్థం స్వయంరచించిన శ్లోకము.

శ్లో॥ సీతాసమన్వితంశాంతం పూర్ణేందు

సదృశాననం। సవిద్యుద్ఘన సంకాశం రామచం

ద్రం నమామ్యహం॥ ఇట్లుష్టదేవతావందనం। ఆ

చరించి వర్ణాశ్రమములను గురించి కించిదుప

న్యాసంబుం దెలియ జేయుచున్నాను। కనుకా స

మరుగిండగు శ్రీమన్నారాయణుండు లీలా వినో
దార్థమై జీవులుచేసిన పుణ్యాపాపకర్మల ననుస
రించి జంగమస్థావరములుగా రెండు విధములైన
సృష్టి చేసెను. స్థావరము లనగా వృక్షపర్వ
తములు జంగమములనగా పశుమృగపక్షి సర్ప,
వృశ్చిక, పిపీలికాదులను దేవమానవులును బ్ర
హ్మేంద్రాదులును యీ ప్రకారము సృ
ష్టించెను. ఈ సృష్టిలో పాపోత్కృష్ట పాపసామా
న్యములచే స్థావరములున్ను జంగములలో పశు,
మృగ, పక్షి, సర్ప, వృశ్చిక పిపీలికాదులును
న్ను, పుణ్యోత్కృష్ట పుణ్యసామాన్యములచే దే
వమానవులున్ను బ్రహ్మేంద్రాదులున్ను పుణ్య

పాపమిశ్రమముచే మనుష్యులనున్ను సృష్టించెను.
మనుష్యులలో సృష్టి మొదలు బ్రాహ్మ, క్షత్రియ,
వైశ్య, శూద్రులను నాలుగు వర్ణములుగా సృ
ష్టించెను. యిందుకు శృతి ప్రమాణము బ్రాహ్మ
ణోస్యముఖమాసీత్। బాహూరాజన్యః కృతః
ఊరూతదస్యయద్వైశ్యః పద్భ్యాగం శూద్రో అ
జాయత ఇట్లు శ్రీభగవంతుండగు శ్రీమన్నారాయ
ణుని ముఖమువలన బ్రాహ్మణులనున్ను బాహువు
లవలన రాజులనున్ను ఊరువులవలన వైశ్యుల ను
న్ను పాదములవలన శూద్రులనున్ను జీవులకర్మా
నుగుణ విభాగమువలన సృష్టించెను. ఇందుకు శ్రీ
భగవద్గీతా భగవద్వాక్యము ॥ శ్లో ॥ చాతుర

[illegible]ం మయాసృష్టం గుణకర్మ విభాగశః" అనివు
న్నది. ఇట్టి నాలుగువర్ణములలో [illegible]వర్ణ
మైన బ్రాహ్మణవర్ణము [illegible]చారములు
గలదిన్ని, వేదాధ్యయనా[illegible]న్ను, యజ
నయాజనములున్ను తపస్సున్ను [illegible]న్ను కలదై
శాంతి శమదమాద్యనంత కల్యాణ[illegible]ముల కాల
యంబై యొప్పుచుండును. రాజులకు వేదవిహితా
చారమైన కర్మలును తపస్సమాధి నిష్ఠయును మా
త్రము కలదై యున్నది. పూర్వకాలములయందు
రాజులవలనే వేదవిహితాచారమైన కర్మలున్ను
తపస్సమాధినిష్ఠయును వైశ్యులకున్ను యుండెను.
శూద్రవర్ణమునకు వేదవిహితాచారములున్ను త

పవిత్రహృదయులున్ను, శేషం దేవబ్రాహ్మణ భక్తిగలిగి
యుండుట శ్రీభగవద్భక్తిగల శూద్రులు విప్రసమా
నులని చెప్పుదురు. శ్లో॥ నశూద్రా భగవద్భక్తా
విప్రా భాగవతాస్స్మృతాః అనియున్నది. ఈచాతు
ర్వర్ణములలో బ్రాహ్మణునకు బ్రహ్మ
చర్యాది నాలుగాశ్రమములు క్షత్రియ, వైశ్యు
లకు బ్రహ్మచర్యాది మూడాశ్రమములు మాత్రమే
యున్నవి. బ్రాహ్మణులకు బ్రహ్మచర్య గృహ
స్థ వాన ప్రస్థ యత్యాశ్రమములను యీనా
లుగాశ్రమములలో బ్రహ్మచర్యమనగా ఆ
గ్రహణశుశ్రూషయు జపతపస్స్వాధ్యాయము లున్నై న
నిత్యానుష్ఠానము విద్యుక్త సత్కర్మాను ష్ఠానము

నిషిద్ధ భక్ష్యభక్షణా పేయస్త్రీసంగాది వర్జితంబును సత్యధర్మాను చరితంబును శ్రీభగవద్భక్త్యాదులును కలదైయున్నది। గృహస్థాశ్రమ మునగా స్వవర్ణకన్యకా వివాహంబును అగ్నిశుశ్రూషయు దేవయజనపూర్వక సత్కర్మానుష్ఠానంబును సత్యంబును నిషిద్ధ పదార్థవర్జనంబును పరస్త్రీ పరపురుషసంగవర్జితంబును సాధుదూషణపరిహాపాది వర్జితంబును శ్రీభగవద్భక్తియుక్తికలదైయున్నది। వానప్రస్థాశ్రమమునగా ధర్మపత్నిసమేతముగా వననివాసంబును జితేంద్రియత్వమును పూర్వాశ్రమని యుక్త అగ్నిశుశ్రూషాదిసత్కర్మానుష్ఠానంబును శాంతసమ్యమాది గుణంబులు

ను భాగవతదాస్యమును శ్రీభగవద్భక్తియు గలదై
యున్నది. యత్యాశ్రమమనగా కుటీచకబహూ
దక హంసపరమహంసలనే సౌంజ్ఞలుగలిగి కా
మ్యకర్మానుష్ఠానవర్జితంబును ఈషణత్రయవ
ర్జితంబును శీతోష్ణాదిద్వంద్వసమానంబును గలి
గి తపస్సమాధి నిష్ఠాగరిష్ఠతతో సర్వంబును
బ్రహ్మనారాయణ స్వరూపంబని యనుసంధా
నంబు గలదైయున్నది. ఇట్టివర్ణాశ్రమధర్మం
బులుగల మానవ జన్మంబునందు జ్ఞాన వి
జ్ఞానములచే నానందించు నైహికసుఖంబును
జన్మాది దుఃఖములు లేక పునరావృత్తి రహితమై
న మోక్షసంపదంబునందు ఆముష్మిక సుఖంబును

సంపాదించుటకును స్త్రీలున్ను పురుషులున్ను. సమానులైయున్నను స్త్రీలసమర్థులనిన్ని పురుషులు ధర్మపత్నీసమేతంబుగ చేయుపుణ్యకర్మల వల్లనే స్త్రీలుతరించుటకు సాధనమనిన్ని స్త్రీలకుగను పుణ్యకర్మలు చేయుటకు స్వాతంత్ర్యము లేదనిన్ని పురుషులుచెప్పిన మాటలువల్ల స్త్రీలువిద్యావిహీనులగుటచే ఆమాటలు నమ్మివిద్యాజ్ఞాన సంపాద్య మెఱుంగలేక యున్నారు. ద్వాపరయుగంబున శ్రీమన్నారాయణుండు బలరామ కృష్ణావతారంబుల నవతరించి యమునాతీరంబున బలరామకృష్ణులు గోపాలురతో అశోకవృక్ష చ్ఛాయనుండి కొందరు గోపాలురతో నిట్లనిరి. ఓ

గోపాలకులారా! యిప్పుట సమీపమునిపల్లెకరిగి అన్నపానాను లప్పుట మునులనడిగి తెమ్మనిచెప్పి బంపిరి ఆగోపాలకులామునిపల్లెకరిగి యిట్లనిరి ఓమహామునులారా! యిప్పుటసమీపఅశోకవృక్షచ్ఛాయను శ్రీబలరామ కృష్ణులు గోపాలకులతో కూడియున్నారు మిమ్ములనన్నపానాదులనడిగి తెమ్మని మమ్ములను బంపినారు ఆనిచెప్పినఆమును లు మేము వైశ్వదేవాది కార్యములుచేసిన పిమ్మట గాని అన్నపానాదులిచ్చుట లేదనిచెప్పిరి ఆ గోపాలకులామాటలు వినివచ్చి శ్రీబలరామ కృష్ణులతో ఆవృత్తాంతము విన్నవించిన విని శ్రీబలరామ కృష్ణులు ఆమునులభార్యల నన్నపానాదుల

వీక్షించి ఆమునికాంతలు శీఘ్రముగా శ్రీబలరా
ము శ్రీకృష్ణులున్న అశోకవృక్ష ఛాయకరిగి తాము
తెచ్చిన భక్ష్యభోజ్య లేహ్య చోష్య పానీయాదు
లు ఆబలరామ శ్రీకృష్ణులకు ఆరగింపుచేసి గోపా
లకులకు తత్ప్రసాదాన్న పానాదులొసంగిరి.
పిమ్మట శ్రీకృష్ణ భగవంతుండు ఆముని కాంతల
కుం బరమున ఐహికమునందు సౌభాగ్యైశ్వర్యాది సంప
దలున్ను విద్యాజ్ఞానభక్తి వైరాగ్యములున్ను ఆము
ష్మికంబున పునరావృత్తి రహితమై అఖండానంద
మైన ముక్తియున్ను నిచ్చునట్లు వరంబులొసంగిన ఆముని
కాంతలు తమతమ యాగశాలలను జేరినపిమ్మట
అవ్విప్రోత్తములు [illegible] విచారిం
చి, శ్రీ [illegible]

యితిమి కాంతలపాటియు బుద్ధిమేదుసే శీటపాంరి
గాన బోనెరుగ సోమమరాత్ముల మేము కల్మషో
ద్భటులము విష్ణుమూరగుల పాంక్షత్రలేల తపంబులే
ల పర్యటనము శేలశీలములు యాగములుస్మరియే
ల కాల్పనే ॥ అనిచింతా కాంత హృదయులైరి॥
ఇందువల్లనే స్త్రీలున్ను ఐహికమునవిద్యాభిజ్ఞానములు
సంపాదించుటకున్ను అందువల్ల భక్తి వైరాగ్యంబు
లుగలిగి ఆముష్మికంబగు శ్రీమన్నారాయణ ధ్యా
నాదులాచరించి పునరావృత్తి రహితమైన ముక్తి
నొందుటకున్ను సమర్థులైన స్త్రీలకున్ను శ్రీమన్నా
రాయణుండే యిచ్చుచున్నాడు॥ అట్టి శ్రీమ
న్నారాయణునకనేక వందనంబులాచరించుచు
న్నాను॥

10248